


# భగ్న హృదయం

శ్రీ హెచ్. పట్నాయక్.

వీస్తున్నవి 'గోల్డు ఫ్లేక్' పొగలు. తరంగ స్వరూపము దాల్చి మబ్బు తునకలుగా మారుతూంది. రామారావు మనోవ్యోమానము వారిద ఖండాలు కమిగూడుతూ వున్నవి. తటాక సోపానముల పై కూర్చుండి అతడు నీటికోడితో పందెం వేసాడు. చలించక కోడి జలం లోనికి చూస్తోంది. రామారావు దృష్టి దానివంక నట్లాగే ఉంది. అడ్డము లేకుండా అతని సిగరెట్టు కాల్తూంది. అతని ఆలోచనలూ క్రమంగా ఆటంకాలను దాటుతూన్నవి. మేఘాల చాటునుండి వచ్చిన సంపూర్ణ చంద్రునికి మల్లె అతని మనసం వికసించింది— అతని హృదయాన జలదాలు దట్టంగా క్రమ్ముకొని నిబిడాంధ కారాన్ని నెలకొల్పినై. ఒక్క పీల్పుతో సిగరెట్టు పారవేసి బి. యస్. ఆర్ క్రెస్టియనుకు మళ్లీ అతడు పొగ విడిచాడు. చయ్యమంటూ సిగరెట్టు ముక్క నీటికోడి ప్రక్కనే మునిగింది. బెదరిపోయి తామరాకుల గుంపులో దాగుంది కోడి.

చీకటి మూకలు క్రమ్ముకొన్నవి. తుండు సుట్టి చుట్టబడిన టోపీని చంకను పెట్టి ఒక పోలీసు రామారావు చెంతకు వచ్చి కూర్చున్నాడు.

"సాయిబూ! కమలిని హృదయాన్ని సంపాదించే సాహసం నీకిస్తాను. నాకొక ఉపకారం చేయాలి" అన్నాడు రామారావు.

"తప్పక."

"ఇదిగో ఈ గొలుసు మీ యిద్దరి మనస్సులను బంధిస్తుంది. వెంకటేశంను చంపగలవా?

"అదెంత పని! ఈ సత్యాగ్రహ మువ్మెంటులో ఇట్టే నెగవేరుస్తా."

## ౨

వెంకటేశం స్కూలు ఫైనలు పరీక్షలలో జయమొందట వినకుండానే పరలోకానకేగాడతని తల్లి తండ్రీ. అతడు పెద్దలకరుణకు పాత్రుడై యింటింట భుజించుతూ ఇంటర్మీడియేటు చదివేవాడు.

అతని అన్న దాతలలో వొకడు నారాయణరావు, రిజిస్ట్రార్ ఆఫీసు గుమస్తా. అతని ఏకైక పుత్రిక రాజ్యలక్ష్మి నాల్గవఫారము చదువుతుండేది. ఆమె వెంకటేశంను ప్రేమించింది. ఆమె తల్లి అతని గుణములను మెచ్చుకొంది. ఇంటరుసీనియరు తరగతి చదువుతూన్న తన మేనల్లుడు రామారావునకిచ్చి రాజ్యలక్ష్మిని పెండ్లి చేయాలని నారాయణరావునకొత్మలో వాంఛ యున్నా భార్యా కుమార్తెల మనోరథ మీడేర్ప బూనాడు.

జూనియరు పరీక్షలు ముగిసినై. వేసగి సెలవులలో వెంకటేశం విహరిస్తూన్నాడు. రాజ్యలక్ష్మిని తన కిచ్చి పెండ్లి చేయుటానికి ముహూర్తం నిశ్చయమైంది. ఇక వారము దినములే— రాజ్యం తీవ్రమైన జ్వరబాధకు లోనైంది. మళ్లా ఆమె కారోగ్యం లభించేసరికి నెల గడిచింది. వివాహము తప్పిపోయింది!

## 3

రెండు సంవత్సరాలు దాటినవి. మూడోయేడు ముగస్తోంది రామారావు బి. ఏ లో జయమొంది నీచభోగాల కాశపడి దుర్మార్గవర్తనుడైనాడు. వెంకటేశం పట్టపరీక్షకై రాజ్యలక్ష్మి ఇంటరు జూనియరు పరీక్షకై చదువుతూన్నారు. ఆ దినములలో నాన్‌కోఆపరేషన్ మువ్మెంటు (Noncooperation Movement)

ఘోరరూపాన్ని దాల్చింది.

## ౪

మూడు దినాలు గడచినై వెంకటేశం చదువుమాని దేశభక్తుల గంభీరోపన్యాసాలను వింటూ.

అది పున్నమి రేయి. రాజ్యలక్ష్మి డాబాపై యీజీచైరులో చింతనామగ్న. నిండు చందురుని కాంతిలో ఆమె సొబగు నిగనిగలాడుతోంది. తల లోని మల్లెలకై వచ్చిన నాగుపాబోలె ఆ జడ వక్షముపైనుండి మెడ ప్రక్కగా పోతూంది— ఆ విశాల లలాటము— ప్రేమపూరితములగు దృష్టులను బఱపే పెద్దవైన ఆ అర్ధనిమీలిత నేత్రాలు— సంపెంగ బోలు ఆ నాశిక— ప్రణయామృతపు గిన్నె పెదవి— మృణాళ్లాంటి ఆ చేతులు......ఆ నవయౌవన వికాసముల్ల ప్రవిమల శారీ పూరాలపై ప్రసరించే శరత్సమయాంచిత ప్రపూర్ణచంద్ర జ్యోత్స్నను తలపునకు తెస్తూంది— అతిశయోక్తి కాదు— మృదుల శిరీషమువంటి ఆ శరీరం రక్తమాంస వితతి కాదు; కేవలము శారదచంద్రికల యొక్క నవకుసుమ సౌరభాల

సొగ్గ కలయికయే……వెంకటేశం వచ్చి ప్రక్కనుండే బల్లపై కూర్చున్నాడు.

"రాజ్యం! మద్రాసు విడిచి పోతున్నా"

"ఎక్కడికి?"

"రాజమండ్రి"

"నిశ్చయమా?"

"నిశ్చయము"

"దేశభక్తితో–"

"నిర్మల ప్రేమతో–"

"నిండుకొన్న మీ హృదయావేశాన్ని చల్లార్పటం సులభమా?"

"సెలవు. ఏ నాటికైనా నీ కరము గ్రహింపక మానను."

నిజపరాక్రమ ప్రదర్శనమున తాము వలచిన జవ్వనులను ఒనిపి వారల పెండ్లాడే వీరుల బృందములో వెంకటేశం చేరుతాడనుకొంటూ.

౫

అయిదు రోజులు దాటినై. సన్నని చీకటి క్రమ్ముతూంది. బీచినుండి రాజ్యం ఇంటికి మళ్ళీ వస్తూంది. దారిలో ఒక పూలతోట కంచె ప్రక్కగా అమె మంద గమనంతో నడుస్తూంది. కంచె చెంతను బెంచీపై యువతీ యువకు లిద్దరు మాటాడుతూన్నారు. "వెంకటేశం ఇక వెంతో సేపు బ్రదుకడు" అని యువకుడన్నాడు. సర్పపు నిషధ్వని విన్న విధాన చటుక్కున నిల్చి రాజ్యం వాళ్ళని చూచింది. వాడు రామారావు!

"కమలినీ! సందేహింపకు. సాయిబు ఘోరంగా వాని తలపై మోదినాడు."

"వాడెక్కడ వున్నాడు?"

"రాజమండ్రి హాస్పటలులోనే."

"ఊఁ."

సంశయింపకు. వాడి చావు నిశ్చయం. ఇక రాజ్యం నాచేత సులభంగా చిక్కుతుంది. నీ గొలుసుతోనే సాయిబును మోసగించి నిన్నిక్కడకు తీసుకరాలా? నిన్ను రాణీ జేస్తా."

రాజ్యం వణకిపోతూంది. కొంతసేపు అక్కడే కూలబడి కృతనిశ్చయయై ఇంటికి వెళ్ళింది. వెళ్ళినప్పుడు ఆమె రామారావు కంటబడక పోలేదు.

"కమలినీ! నేనిప్పుడు రాజమండ్రి వెళ్ళివస్తా. ఎందుకో తరవాత చెప్తా."

హోయని వీచి గాలి ఆగిపోయింది. నల్లని మేఘాలు కూడుతూన్నవి. అంబుదాంతరము నుండి అప్పుడే వెలువడిన అంబుజారి కిరణాలు గోదావరీ నీలనీరాలపై తళతళమని ప్రసరిస్తూన్నవి. ఒడ్డున జలదేవి లాగు రాజ్యం కూర్చున్నది. ఆమె నిట్టూర్పులకంతం లేదు. తరంగాల్ని అనుకరిస్తోంది ఆమె ఉన్నతవక్షం. అవ్యారిగా ఆమె కన్నీరు ప్రవహిస్తూంది. భీకర ప్రళయ సాగరానికి మల్లె ఆమె హృదయ మాందోళన పడుతూంది. "నా యందు నీవుంచే ప్రేమను దేశమాత యెడ నీవు చూపినచో అని అనువ్రులబాకను ప్రాణ నాథుడు. చక్కగా ఉపన్యాసాలిస్తూంటె దరిజేరి పొగడేవారేకానీ చిక్కుల పాలైతే ఒక్కరూ చేరబోరు. దేశమాత యెడ ప్రేమ కంచె మేసిన చేస్థితి ననుభవించాలి నేను బ్రదికియున్నా. ఆ విషసర్పము రామారావున కిచ్చి నన్ను పెండ్లి చేయాలని నాతండ్రి ఎంతో పట్టుదలతో వున్నాడు. వెనుక నున్నది స్త్రీలు చూస్తూంటె పురుషులెదుటికే చూడలేరు చేతనో? నా హృదయేశుని కొగ్గ తీర్చ పెట్టాగు?"

ఈగను పట్టబోయే బల్లిలాగు ఆమెపై వ్రాలి రామారావు కౌగలించాడు. క్రోధారుణనేత్రయై రాజ్యం "ఛీఛీ! అపవిత్రా–" అంటూ విడిపించుకొంది. గాఢ తిమిరము–నిశ్శబ్దము–"ప్రియ గోదావరీ! పావనీ!" అనే ఆర్తనాదము ఆ నిశ్శబ్దాన్ని చీల్చి వేసింది; గుభేలుమని పెద్దశబ్దం–వర్షం కురిసి కురిసి ఆగింది. చంద్రుడు మళ్లా వెలిగాడు. అక్కడ మఱ్ఱిచెట్టు క్రింద చలికి వణకుతూ నిల్చున్నాడు రామారావు. రాజ్యం లేదు. ఆమె హృదయనైర్మల్యం గోదావరీ జలాల పవిత్రతలో కలిసి పోయింది

